సబ్బును ఎంచుకోండి

జీవితంలో ముందుకు వెళ్ళండి





మీ అనుభవముతో దీనిని మీరు తెలుసుకుంటారు.  ఒక సర్పంచ్ ఒక గ్రామములో ఏదేని మార్పు తేవాలనుకుంటే, అతడు లేదా ఆమె తప్పకుండా చేయగలరు. కొన్ని నెలలక్రితం ఇదే సందేశాన్ని మీలాంటి గ్రామానికి తీసుకెళ్ళాలని అనుకున్నాము. అప్పుడు, మేము అనుమతికొరకు సర్పంచ్ ను కలిసాము.





సాధారణంగా, ఏ గ్రామములో నైనా మేము చేయు పనికి సర్పంచ్ మద్దతు ఇస్తారు. కానీ, ఈ గ్రామంలోని సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మేము ప్రతీ ఇంటికీ ఈ సందేశాన్ని తీసుకుని పెళినపుడు, సర్పంచ్ కూడా మాతో వచ్చారు. సర్పంచ్ ను మాతో పాటు చూసిన గ్రామస్థులందరూ, “ఇది తప్పకుండా ప్రాముఖ్యమున్న పథకమయి ఉంటుంది, లేకపోతే మన సర్పంచ్ మద్దతు ఇవ్వరు” అని అనుకున్నారు.





ప్రజలు ఈ సర్పంచ్ నందు విశ్వాసం ఉంచారు ఎందుకంటే వీళ్ళ కొరకు అతడు ఎన్నో మంచి పనులు చేసారు. గ్రామము చాలా శుభ్రముగా, ప్రతీ రోడ్డులో చెత్తకుండీ ఉంచబడి, రోడ్డులు ప్రతీరోజూ శుభ్రముగా ఊడ్చబడి ఉన్నాయి. సమయానుకూలంగా, ఆరోగ్య సిబిరాలు మరియు ఇతర ముఖ్య ప్రభుత్వ పథకాలను ఈయన నిర్వహించడం వలన గ్రామస్థుల జీవీతాల మెరుగుకు ఉపయోగమయింది.





ఆయన సాయంత్రం, మా సమావేశమునకు హాజరయి, ప్రజలతో నేరుగా మాట్లాడారు. భోజనం చేసిన తరువాత మరియు బహిర్భూమికి వెళ్ళినతరువాత చేతులు శుభ్రంగా సోపుతో కడుక్కోవాలని, ఆయన చెప్పిన మాటలు విని, ప్రజలు తాము తప్పనిసరిగా మారాలని అనుకున్నారు.





ప్రతీ గ్రామంలో, కొద్దిమంది మాత్రమే తమ అలవాట్లను మార్చుకున్నారు, కానీ ఈ గ్రామంలో ౭౦% కంటే ఎక్కువ మంది మారి, తమ చేతులను సోప్ తో క్రమం తప్పకుండా శుభ్రం చేసుకుంటున్నారు. ఈరోజు మేము ఈ గ్రామాన్ని 'సూపర్ గ్రామము' అని, ఈ సర్పంచ్ ను 'సూపర్ సర్పంచ్' అని పిలుస్తున్నాము. ప్రతీ సర్పంచ్ తమ గ్రామానికి మంచి చేయాలనుకుంటే, కొంతమంది ఎక్కువ మంచి చేయాలనుకుంటారు. అలాగే, మేము మావంతు కృషి చేస్తున్నాము. మీ మద్దతు లేకుండా ఈ ప్రచారం సఫలీకృతం కాదని మాకు తెలుసు. ఈ ప్రచారంలో భాగమయిన ఇంటింటికీ తిరిగడంలో మీ మద్దతును అందిస్తారని మరియు సాయంత్ర సమావేశానికి హాజరయి, మిగిలిన వారితో మాట్లాడాలని కోరుతున్నాము.













మేము మీ గ్రామంలో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. దీనికి మీ సహకారం కావాలి.

సర్పంచ్ : మీరు మాకు గ్రామంలో స్త్రీలు మరియు పురుషులలో ముఖ్యమైన వారిని పరిచయం చేయగలరా ?
మీరు మొదటి రోజు మరియు రెండవ రోజు సాయంత్రాలు జరిగే కార్యక్రమంలో పాల్గొనగలరా ?

పురుషులు : దయచేసి మీ భార్యకు సాయంత్రం జరిగే కార్యక్రమంలో పాల్గొనమని చెప్పగలరా ? మేము మాట్లాడేందుకు ఇతర పురుషులను మాకు పరిచయం చేయగలరా ?









